ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 30.06.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశియోత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో పేర్కొన్నారు.

2. ప్రధానమంత్రి పిలుపు మేరకు తల్లి పేరిట మొక్క నాటాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

3. దివంగత కాంగ్రెస్ నాయకుడు డి. శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు.

4. సికింద్రాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయం వద్ద పెడల్ ఫర్ ప్లానెట్ పేరిట నిర్వహించిన సైక్లాథాన్ లో వందలాది మంది పాల్గొన్నారు.

**'మన్ కీ బాత్'**

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన స్థానిక ఉత్పత్తులకు , దేశ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం మొదటి సారి, ప్రధాని ఈ ఉదయం ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తన మనో భావాలను దేశ విదేశాల్లోని ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేరళ ఆదివాసి మహిళలు తయారు చేసే కార్థుంబీ గొడుగులు, ఆంధ్రప్రదేశ్ లోని అరకు కాఫీ, జమ్ము కాశ్మీర్ కు చెందిన మంచు బఠానీల ఉత్పత్తిదారుల విజయగాధలను ప్రధానమంత్రి ప్రస్తావించారు. కేరళ సంస్కృతి , సంప్రాదాయలలో భాగమైన కార్థుంబీ గొడుగులకు బహుళ

జాతి సంస్థల నుంచి కూడా డిమాండ్ పెరిగిందన్నారు. వట్టాలక్కి సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో తయారవుతున్న ఈ గొడుగులు , ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్న స్థానిక ఉత్పత్తులకు మంచి ఉదహరణ అన్నారు. జమ్ము కాశ్మీర్ పుల్వామాలో ప్రసిద్ధి గాంచిన మంచు బఠానీల మొదటి ఎగుమతి గత నెలలో ప్రారంభమైందని ప్రధాని అన్నారు. స్థానికంగా పండే అరుదైన కూరగాయలను ప్రపంచ వ్యాప్తంగా అందించేందుకు స్థానిక రైతులు ముందుకొచ్చారని, అందులో భాగంగా ఈ మంచు బఠానీలను లండన్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఇక, ఆంధ్రప్రదేశ్ లోని అరకులో పండుతున్న కాఫీ గొప్ప రుచి సువాసనతో ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడించిందని పేర్కొన్నారు. గిరిజన సహకార సంఘం ప్రోత్సాహంతో కాఫీ సాగులో లక్షన్నర ఆదివాసి కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని ప్రధాని చెప్పారు. పలు అంతర్జాతీయ పురస్కారాలు లభించిన అరకు కాఫీని ... వీలు దొరికినప్పుడల్లా రుచి చూడాలని ప్రధానమంత్రి సూచించారు.

------------------------Sound byte------------------

దేశంలో అపారంగా ఉన్న ఇలాంటి ప్రత్యేక ఉత్పత్తుల గురించి # myproductsmypride అనే హ్యాష్ ట్యాగ్ తో సామాజిక మాధ్యమంలో షేర్ చేయాలని ప్రజలను కోరారు. ప్రాచీన భారతీయ విజ్ఞానం, వైజ్ఞానిక ప్రగతిలో సంస్కృత భాషది కీలక పాత్ర అని అభిప్రాయపడ్డారు. సంస్కృతానికి గౌరవం ఇవ్వటం ఆ భాషను దైనందిన జీవితంతో మమేకం చేయడం ప్రస్తుత కాలానికి ఎంతో అవసరమని నరేంద్రమోదీ ఉద్బోధించారు. ఆకాశవాణి సంస్కృతంలో వార్తా ప్రసారం చేపట్టి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయని పేర్కొన్న ప్రధానమంత్రి , బెంగళూర్ కబ్బన్ పార్క్ లో సంస్కృత వారంతం పేరిట 'సంస్కృతంలో మాట్లాడే ' కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందని అన్నారు.

------------------------Sound byte 2 ------------------

వచ్చే నెలలో ప్యారిస్ లో జరిగే ఒలంపిక్స్ లో మన క్రీడాకారులు గొప్పగా రాణిస్తారని దేశంమంతా ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. గత టోక్యో ఒలంపిక్స్ మాదిరి ఈసారి కూడా మన క్రీడాకారులు పతకాలను, ప్రజల హృదయాలను గెలుచుకుంటారని ప్రధాని

విశ్వాసం వ్యక్తం చేశారు. మన ఆటగాళ్లను #Cheer4Bharat అనే హ్యాష్ ట్యాగ్ తో ప్రజలను ప్రధాని కోరారు.

------------------------Sound bite 3 -------------------

ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "ఏక్ పేడ్ మా కే నామ్" పేరిట చేపట్టిన మొక్కలు నాటే ఉద్యమంలో అసంఖ్యాకంగా ప్రజలు పాలుపంచుకుంటున్నారనీ చెబుతూ ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి తల్లి లాంటి భూమిని కూడా పరిరక్షించుకోవాలని మోదీ పిలుపునిచ్చారు.

-----------------------Sound bite 4 -------------------

ఆదివాసిలు ఈరోజును హూల్ దినోత్సవంగా జరుపుకోవటాన్ని గుర్తు చేసుకుంటూ, జార్ఖండ్ ప్రాంతంలోని సంథాలీ ఆదివాసిలను ఏకం చేసి, అప్పటి బ్రిటిష్ పాలకులపై ఆయుధాలను ఎత్తిన వీరులు సిద్ధో - కాన్హూలు ఇదే రోజు వీర మరణం పొందారని చెప్పారు. వారి త్యాగం దేశ ప్రజలకు ఇప్పటికి స్ఫూర్తినిస్తుందని, వారి వీరత్వాన్ని గానం చేసిన సంథాలీ పాటను ప్రధానమంత్రి ప్రజలతో ఈ సందర్భంగా పంచుకున్నారు.

---------------------Sound bite 5 -------------------

ఇటీవల ముగిసిన ఎన్నికలు ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్నికలని ప్రధానమంత్రి అభివర్ణించారు. రాజ్యాంగం పైన, ప్రజాస్వామ్య వ్యవస్థలపైన అంచంచల విశ్వాసం ప్రకటించినందుకు ప్రధాని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కువైట్ జాతీయ రేడియో ప్రతి ఆదివారం హిందీలో అరగంట కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్న పైనాన్ని ప్రధానమంత్రి ఉటంకించారు. దేశ సంస్కృతి, వారసత్వం ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం, ప్రజాదరణ పొందటం భారతీయులందరికి గర్వకారణమన్నారు. తుర్కుమెనిస్తాన్ లో 24 మంది ప్రపంచ ప్రసిద్ధ కవుల విగ్రహాల ఏర్పాటులో భాగంగా గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహం ఆవిష్కృతం అయిందన్నారు. సూరినామ్ లో ఏటా జూన్ 5వ తేదీని ఇండియన్ అరైవల్ డే గా ఉత్సవం జరుపుకోవడం లాంటి పలు అంశాలను ప్రధానమంత్రి ప్రస్తావించారు.

---------Desk

**MKB MINISTERS:**
మన్ కీ బాత్  111వ సంచికను పలువురు కేంద్ర మంత్రులు - ప్రజలు  , బిజెపి కార్యకర్తలతో కలిసి సందర్శించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి  , - వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ రాష్ట్ర రాజధానిలో మన్ కీ కార్యక్రమాన్ని  వీక్షించగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి  బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. సొంత నియోజకవర్గం సికింద్రాబాద్ లోక్ సభ పోలింగ్ బూత్ కార్యకర్తల స్థాయి సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి కార్యకర్తలతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని   వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు అమ్మ పేరిట మొక్కను నాటాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. గతంలో మాదిరి మన్ కీ బాత్ ఇకపై ప్రతి నెలా జరుగుతుందని అన్నారు.

సౌండ్ బైట్ ... కిషన్ రెడ్డి

చాంద్రాయణగుట్ట శాసనసభ స్థానం పరిధిలో పార్టీ కార్యకర్తలతో కలిసి పీయూష్ గోయల్ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని  వీక్షించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా కొత్తపల్లి గ్రామంలో బిజెపి స్థానిక నాయకులతో కలిసి    , ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ పై మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.

MSL/PTCs-HYD, KRMNR

<u>**రియాక్షన్స్**</u>
స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. తల్లి పేరుతో మొక్కను నాటాలని ప్రధానమంత్రి పిలుపునివ్వటం స్ఫూర్తిదాయకంగా ఉందని పలువురు పేర్కొన్నారు. ప్రధానమంత్రి యోగా దినోత్సవ విశేషాలను వివరించడం పట్ల మరికొందరు స్పందించారు.

సౌండ్ ప్యాకేజ్ – రియాక్షన్స్

పిటిసి, నిర్మల్, మహబూబాబాద్, సిరిసిల్లా

**CM-DS:**
ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు , డి. శ్రీనివాస్ భౌతిక కాయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రద్ధాంజలి అర్పించారు. ముఖ్యమంత్రి ఈ ఉదయం నిజామాబాద్ చేరుకుని దివంగత నేత నివాసంలోఉంచిన ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన అంతిమ యాత్రలో పాల్గొనేందుకు పలువురు ప్రముఖులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామాబాద్ చేరుకుంటున్నారు.
MSL

<u>**సైక్లతాస్**</u>

సికింద్రాబాద్లోని బోలారంలో రాష్ట్రపతి నిలయం నుంచి నిర్వహించిన 'పెడల్ ఫర్ ప్లానెట్ ' - సైక్లోథాన్లో వందలాది మంది ఔత్సాహికులు , పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ... వ్యక్తులతో పాటూ భూగోళం ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయని పేర్కొన్నారు.

(Sound Byte-Gopichand) byte

పిటి, మేడ్చల్